పత్రికాప్రకటన కాకినాడ, అక్టోబరు 13, 2020.

జిల్లా లో సార్వా - 2019 పంట కాలానికి సంబంధించి క్రాఫ్ ఇన్సూరెన్స్ కొరకు 2లక్షల 40వేల 814 లావాదేవీలు జరిగాయని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి పంటల ఇన్సూరెన్స్ వాలిడేషన్ పై ( సార్వ 2019) జిల్లా స్థాయి మోనిటరింగ్ కమిటీ సమావేశం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2019 స్వార పంట కాలం నుండి ప్రభుత్వం పంట బీమా ప్రీమియంపై నూరు శాతం రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల నుండి ఒక రూపాయి మాత్రమే వసూవులు చేసి రైతులకు పంట బీమా కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో క్రాప్ ఇన్సూరెన్స్ కు సంబంధించి 49వేల 701 లావాదేవీలను ఇన్సూరెన్స్ కంపెనీవారు ఆమోదించగా 53వేల 404 లావాదేవీలు ఇన్సూరెన్స్ కంపెనీ వారు తిరస్కరించడం జరిగిందన్నారు. అదే విధంగా లక్షా 37వేల 669 లావాదేవీలు గ్రామ వ్యవసాయ సహాయకులకు పంపించడం జరిగిందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులకు పంపించిన డేటాను మండల స్థాయి వ్యవసాయ అధికారులు పరిశీలించి , ధృవీకరించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ వీసిలో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ జి.లక్ష్మీశ, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, వ్యవసాయశాఖ జేడి కెఎస్వి ప్రసాద్, డిడి విటి రామారావు, ఎస్.మాధవరావు, ఎల్డిఎమ్ షణ్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)